


# అడల్ట్స్ ఓన్లీ!

## మజిలీ

### డుంగ్రోత్ నాగరాజు నాయక్

సమయం రాత్రి ఎనిమిది గంటలు దాటి ముప్ఫయి ఐదు నిముషాలు. ఆ సమయంలో రామ్మూర్తి బిజినెస్ కన్సల్టెంట్ ఆఫీస్ స్టాఫంతా తమ తమ ఇళ్లకు చేరుకున్నారు ఒక్క మాలతి తప్ప!

మాలతి ఆ ఆఫీసులో ఈమధ్యే టైపిస్టుగా జాయినయ్యింది. యమ్‌డీ రామ్మూర్తి అర్జంటుగా టైప్ చెయ్యాల్సిన లెటర్స్ డిక్టేట్ చేస్తానంటే అందరూ వెళ్లిపోయినా ఆమె మాత్రం ఆఫీసులో వెయిట్ చేస్తూనే ఉంది.

రామ్మూర్తి మాత్రం తన ఛాంబర్లో కాలుకాలిన పిల్లిలా పచార్లు చేస్తున్నాడు. అతనికి ఒక్కసారి మాలతిని తనివితీరా అనుభవించాలని ఉంది. అందుకే ఏదో లెటర్స్ అర్జంటుగా డిక్టేట్ చేస్తానన్న సాకుతో ఆమెను అప్పటివరకూ ఆగమన్నాడు.

అసలు రామ్మూర్తికి అమ్మాయిలన్నా, పెళ్లి అన్నా అస్సలు గిట్టేదికాదు. అందుకే రామ్మూర్తి తల్లి ఐదేళ్లుగా మంచి అమ్మాయిని చూసి పెళ్లి చేసుకొమ్మని చెవినిల్లు కట్టుకుని పోరుతున్నా అందుకు అంగీకరించడంలేదు. కానీ మాలతి విషయంలో మాత్రం రామ్మూర్తి తన నిగ్రహాన్ని కోల్పోతున్నాడు.

ఆమె ఆఫీసులో జాయినయినప్పటి నుండి గమనిస్తున్నాడు. విశాలమైన నుదురు, పాలరాయి లాంటి శరీరచ్ఛాయ, బాదం కాయంత పెద్ద పెద్ద కళ్లు, కోటేరులాంటి ముక్కు, దొండపండుల్లాంటి ఎర్రటి పెదాలు, నవ్వితే సొట్టలుపడే బుగ్గలు, ఎత్తయిన వక్షస్థలం, పాములాంటి వాల్జెడ, లోతయిన నాభి, నాజూకయిన సన్నని నడుము, హంసలాంటి నడక...కలబోసి మాలతి.

అందుకే రామ్మూర్తి బ్రహ్మచర్యం తాలూకు నిగ్రహం రోజురోజుకీ దెబ్బ తింటోంది. అన్నింటికీ తెగించి రామ్మూర్తి ధైర్యంగా ఆమె వద్దకు వెళ్ళాడు. ఏదో ఆలోచనలో ఉన్న మాలతి రామ్మూర్తి పిలుపుతో ఈ లోకంలోకొచ్చింది.

వెనక్కి తిరిగి చూడగానే అక్కడ ఆఫీసర్ రామ్మూర్తి చిరునవ్వు నవ్వుతూ హుందాగా క్రాఫ్ సరి చేసుకుంటూ కన్పించాడు. వెంటనే ఆమె లేచి నిల్చుంది.

రామ్మూర్తి నవ్వు ఆమెలో ఏదో తెలియని అలజడి రేపుతోంది. అసలే ఇద్దరూ ముప్ఫయి ఏళ్లలోపు వారే. పైగా వారిలో యవ్వనం తాలూకు కోర్కెలు పాముల్లా బుసకొడ్తున్నాయి.

''రా మాలతీ! అలా బిగుసుకుపోయావే. కమాన్...'' అంటూ ఆమెను తన ఛాంబర్లోకి ఆహ్వానించాడు. అప్పటికే మాలతికి ఆఫీసర్ గారి చూపులోని ఆంతర్యం బోధపడింది. మెల్లగా అడుగులో అడుగేసుకుంటూ లోనికెళ్లింది.

''కూర్చో... ఇక్కడ నేను నీ బాస్‌ని కాను. నువ్వు నాకింద పని చేసే ఉద్యోగివి కావు. జస్ట్ వీ ఆర్ ఫ్రెండ్స్. భయం దేనికీ. కూర్చో'' అన్నాడు. ఆమె మెల్లగా కూర్చుంది. ఆమె ప్రొఫైల్ రామ్మూర్తికి పిచ్చెక్కిస్తోంది.

అప్పటికే ఆమెలో చలనం లేకపోవడంతో ఆమెను కాస్త ఉత్సాహపరచాలని తన కుర్చీలో కూర్చుని పేపరు వెయిట్‌ని కింద పడేశాడు. మాలతి తేరుకుని కిందపడ్డ పేపర్ వెయిట్‌ని తీయడానికి క్రిందకు వంగింది. వెంటనే ఆమె ఎదను అంతవరకూ భద్రంగా దాచి వుంచిన పైటకొంగు ఆ ఎత్తుల భారానికి ప్రక్కకు తప్పుకుంది. అది ఆమె గుర్తించలేదు. పేపర్‌వెయిట్‌ని బల్ల మీద పెట్టబోతుంటే అప్పుడు గమనించాడు ఆమె వక్షసంపద అందాలను.


''సర్ మీరేదో లెటర్ డిక్టేట్ చేస్తానన్నారు'' అంది. ఆ మాటలు రామ్మూర్తి చెవికి వసంత కోకిల గానంలా విన్పించాయి.

అప్పుడు రామ్మూర్తి తేరుకుని ''ఆ... ఆ విషయం తర్వాత చూసుకోవచ్చు. ముందు మీతో ఓ విషయం మాట్లాడాలి. మిమ్మల్ని ఓ మాట అడగనా?'' అన్నాడు.

ఒక్కసారిగా మాలతి ఆశ్చర్యపోయింది. ఎప్పుడూ లేనిది యండీగారు తనను మీరు అని అతి గౌరవంగా సంబోధించడం చూస్తుంటే ఆమెకు నవ్వొచ్చింది. మగాడు ఆడదాన్ని అతిగా ఎప్పుడు గౌరవిస్తాడో ఆమెకు బాగా తెల్సు.

''మీకు పెళ్లయిందా?'' అన్నాడు ఆమె కొంగుచాటు అందాలను రెప్పవాల్చకుండా చూస్తూ. కానీ మాలతి అతన్ని గమనించడంలేదు.


''లేదు సార్'' అంది.



అది విన్న రామ్మూర్తి లోకంలోని ఆనంద మంతా తన స్వంతమే అయినట్టు ఫీలయి ''సారేమిటి...ఇప్పుడు మనం ఫ్రెండ్స్ అని చెప్పానుగా'' అన్నాడు.

ఆ మాట విని మాలతి చొరవ తీసుకుంటూ ''మరి మీకయ్యిందా?'' అంది.

రామ్మూర్తి తన వయస్సు రహస్యం బైట పడకుండా ''అబ్బే ఇంకాలేదు. నాకు నచ్చిన అమ్మాయి దొరక్క చేసుకోలేదు'' అన్నాడు. తనకు 'పెళ్లయిందా?' అని అడుగుతుందంటే తనంటే ఆమెకు ఇష్టమేనను కుంటా. తన అంగీకారాన్ని, ఇష్టాన్ని ఈ రూపంలో బయటపెట్టింది. ఆలస్యం అమృతం విషయం. ఇక ఆలస్యం చెయ్యకూడదనుకుని కుర్చీలో నుంచి లేచి నిల్చున్నాడు. వెంటనే ఆమె కూడా లేచి నిల్చుంది.




రామ్మూర్తి మాలతి దగ్గరగా వెళ్లి ఆమె చేతిలోని ఫైళ్లను బల్లమీద పడేస్తూ ''మాలతీ! నువ్వు...నువ్వంటే నాకెంతో ఇష్టం. అదేంటో అమ్మాయిలవైపు కన్నెత్తి కూడా చూడని నేను నీకు బందీనయ్యాను. ప్లీజ్. నా కోరికను కాదనకు... ప్లీజ్'' అంటూ ఆమెను పొదివి పట్టుకుని బల్లమీద కూర్చోబెట్టాడు.

ఆమెలో కంపనం ప్రారంభమయింది. ఒళ్లు జలదరిస్తోంది. మనస్సు పులకరిస్తోంది.

ఒక్కసారిగా అతను ఎడమ చెయ్యిని ఆమె జఘన భాగానికి తాకించి కుడిచేత్తో ఆమె స్తనాలను తంత్రుల్లా మీటుతున్నాడు. నాలుక ఆమె మెడ భాగాన్ని సున్నితంగా స్పృశిస్తోంది. అతని ఎడమ చేయి మెల్లగా ఆమె పిరుదులమీదకు జారిపోయింది. వెంటనే చీరను తొలగించి పిరుదుల్తో కొద్దిసేపు ముచ్చట్లాడింది. రామ్మూర్తి ఈ ప్రపంచంలో లేడు. ఏ కష్టాలులేని సుఖలోకంలో, స్వర్గంలో విహరిస్తున్నాడు.

అప్పటికే మాలతి అర్ధనగ్నంగా తయారయింది. ఆమె ఎదపొంగులను దాచడానికి బ్రా లేకపోవడంతో జాకెట్ ఊడిన వెంటనే అగ్నిపర్వతం బద్దలైనప్పుడు లావా పెల్లుబికి వచ్చినట్లు ఒక్కసారిగా ఆమె స్తనసంపద బయటపడింది. వాటివైపు రామ్మూర్తి పిచ్చిగా చూశాడు. అప్పటివరకూ ఆడ గాలి ఎరుగని రామ్మూర్తి 'ఆడవాళ్లలో ఇంత అంతర్గత సౌందర్యముంటుందా?' అనుకున్నాడు.

వాత్సాయనుడు కామసూత్రాలు వ్రాసేటప్పుడు బహుశా ఇలాంటి సౌందర్యరాశిని అనుభవిస్తూ వ్రాసి వుండాలి. లేకపోతే మనిషి జీవితంలో శృంగారానికి అంత ప్రాధాన్యత ఉండక పోయేదేమో అనుకున్నాడు.

ఆమెను నగ్నంగా చూసేసరికి అతడి ఆలోచనలు ఆగిపోయాయి. వాళ్లిద్దరూ ఈ ప్రపంచాన్ని మర్చిపోయారు.

★★★

''ఒరే మొద్దూ! టైమ్ పదయింది. ఆఫీసుకు టైమయ్యింది. ఇక నిద్ర చాలు. త్వరగాలే' అన్నట్లుగా రామ్మూర్తి దిండు దగ్గర పెట్టుకున్న అలారం గణగణా మ్రోగుతోంది.

ఆ శబ్దానికి రామ్మూర్తికి మెలకువ వచ్చింది. కాసేపు బెడ్‌మీద అసహనంగా అటూ ఇటూ పొర్లిలేచాడు. బద్ధకంగా ఒళ్లు విరుచుకుని బాత్రూమ్‌కు వెళ్లాడు.

మరో అర్ధగంటలో డ్రెసప్ అయ్యాడు. ఆఫీసుకు టైమైందని త్వరగా మెట్లు దిగి వస్తుంటే రామ్మూర్తి తల్లి వసుంధర అతన్ని పిలిచింది.

''బాబూ! ఇవ్వాళ నువ్వు ఆఫీసుకు వెళ్లక్కర్లేదురా''

''ఎందుకని?''

''ఇవాళ నీకు పెళ్లిచూపులు''

''అమ్మా! నీకెన్నిసార్లు చెప్పాను. నాకీ పెళ్లీ పెటాకులు నచ్చవని''

''ఒరే రామూ! అలా అనకురా నాన్నా. పెళ్లి మనిషికి ఓ వరంరా. రెండు జీవితాలను కలిపేదేరా పెళ్లి. ఈ రోజు ఢిల్లీ నుండి శర్మ అంకుల్ వాళ్లూ వస్తామన్నారు. కనీసం అమ్మాయిని చూడ్డానికి వెళ్లొద్దాం''

★★★

పెళ్లి కూమార్తెను చూసిన రామ్మూర్తి ఒక్కసారిగా వెయ్యివోల్టుల కరెంట్ షాక్ కొట్టినవాడిలా బిగుసుకుపోయాడు. ఆ అమ్మాయి ఎవరోకాదు తమ ఆఫీసులో టైపిస్టు మాలతి!

★★★

రామ్మూర్తి పెళ్లిచూపులు, తాంబూలాలు, ముహూర్తాలు, పెళ్లి, శోభనం అన్నీ చకచకా జరిగిపోయాయి. తర్వాత ఎప్పుడో కొంతకాలానికి ఓరోజు రామ్మూర్తి, మాలతి దంపతులు బెడ్రూంలో కొలువుదీరి వుండగా రామ్మూర్తి అడిగాడు.

''మన పెళ్లి చాలా విచిత్రంగా జరిగింది కదూ''

అప్పుడు మాలతి గలగలా నవ్వింది.

''ఏంటి అలా నవ్వుతున్నావు?

''మీరన్నమాట విని నవ్వొచ్చింది''

''ఏయ్! అంత కామెడీగా ఉన్నాయా నా మాటలు''

''కాదు''

''మరి?''

''మిమ్మల్ని తెలీకుండా మోసగించి ట్రాప్‌లో పడేసినందుకు'' అంటూ మళ్లీ నవ్వుందుకుంది.

''ఏంటి మాలతీ నువ్వనేది'' అన్నాడు ఆమె నవ్వుతుంటే ఎగసి పడ్తున్న ఎదపొంగులను ఆశగా చూస్తూ.

''ఔనండీ. ఏ ఆడదైనా తనంత తాను కోరుకుని ఓ మగాడ్ని ప్రేమిస్తే ఆ అమ్మాయిని అతడు చిత్తుకాగితం కన్నా చులకనగా చూస్తాడు. కానీ ఆ అమ్మాయి అద్భుతమైన తన అందాలతో రెచ్చగొట్టి ఆ అబ్బాయిని తన వశం చేసుకుంటే అతడామెకు జీవితాంతం లొంగిపోయి ఆమె బానిసవుతాడు. నేను మిమ్మల్ని ప్రేమించాను. ఆ విషయాన్ని మీకు చెప్పాలని నేనూ, మా నాన్నా మీ ఇంటికి ఓ రోజొచ్చాం. అప్పుడు మీ అమ్మగారు మీ గురించి అంతా చెప్పారు. మీకు అమ్మాయిలన్నా, పెళ్లన్నా అసలు గిట్టదని. అందుకే ఇంత కోటీశ్వరురాలినై ఉండి కూడా మిమ్మల్ని మార్చడం కోసం మీ ఆఫీసులో టైపిస్టుగా చేరి అత్తయ్య, నేను, మా నాన్న ఈ నాటకమాడాం'' అంది.

రామ్మూర్తి నవ్వి ''ఒకవేళ అలా జరక్కపోయి వుంటే ఈ దేవత నా స్వంతం కాకపోయేది'' అంటూ అమాంతంగా ఆమెను కౌగిట్లో బంధించాడు.

★

## A జోక్స్

**తెలుసు**

''మీ ఆయన కాంప్‌కెళ్లినప్పుడల్లా నువ్వేం చేస్తుంటావు?'' అడిగింది పొరుగింటావిడ ఇరుగింటావిడని.

''అది మీ ఆయనకే బాగా తెలుసులే'' అనేసి నాలిక్కరుచుకుంది ఇరుగింటావిడ.

-విక్కీ (కరీంనగర్)

★★★

**లోటు**

''అయ్యగారెంత మొరటు మనిష్మా! ఇంతకాలం ఆయన్తో ఎలా కాపురం చేస్తున్నారో, మీ ఓపిక్కి మెచ్చుకోవాలి'' అంది పని మనిషి.

''నీకెట్లా తెలుసే'' అనుమానంగా అంది ఛాయాదేవి.

''మొన్న మీరు పుట్టింటికెళుతూ 'నే వచ్చే దాకా అయ్యగారికి ఏ లోటూ రాకుండా చూసుకోవే' అని తమరేగా చెప్పారు'' అంది రంగి.

-పి.వి.సుజాతారాయుడు (జె.జె.నగర్)